# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 15 మే 2025

DIGITAL EDITION


## ఎలా కట్టకూడదో, ఎలా కడితే నష్టంమో ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు.....



ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. ‘నీళ్లు మన నాగరికత.. నీళ్ల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టింది.నీళ్ల కోసం మొదలైన మన ఆకాంక్షనే రాష్ట్రాన్ని సాధించి పెట్టింది.ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం.. ఆ భావోద్వేగానికి మీరే ప్రతినిధులు. భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ది పొందాయి. రూ. 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా ప్రాజెక్టులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదు. ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?, మేధావులు, ఉద్యోగులు ఈ విషయంపై ఆలోచన చేయాలి. ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తుంది. అందుకే నీటిపారుదల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నాం. ఈ పదిహేను నెలల్లో ఒక నీటిపారుదలశాఖలోనే 1161 ఉద్యోగా ఖాళీలను భర్తీ చేశాం. అత్యంత ప్రాధాన్యమైన శాఖ నీటిపారుదల శాఖ. అందుకే ఆనాడు ఇరిగేషన్ ప్రాధాన్యతగా తీసుకుని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టారు.గతంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదు. కానీ కాళేశ్వరం మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేకపోయారు. కట్టిన మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమే. ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు.

## సిఐ పై హైడ్రా కమిషనర్ ఆగ్రహం .

ప్రజా గొంతుక డెస్క్ హయత్‌నగర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోహెడ సర్వే నెంబర్ 951,952లో వివాదాస్పద భూమిని పరిశీలించేందుకు వెళ్లిన రంగనాథ్..భూమిలో మారణాయుధాలను చూసి షాక్ అయ్యారు. దీంతో ప్లాటు యజమానులపై మారణాయుధాలతో దాడి చేస్తే, హత్యయత్నం కేసు పెట్టకుండా ఏం చేస్తున్నారని సీఐని ప్రశ్నించారు. మీ కొనుగోలు చేసిన స్థలాన్ని ఎవరైనా కబ్జా చేస్తే ఆ బాధ ఎలా ఉంటుందో తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు.ఇలాంటి సమస్యల కోసమే హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేశామని, ఇది బాధితులకు భరోసా ఇస్తుందని బాధితులు, స్థానికులకు వివరించారు. ఏదైనా భూ వివాదం, కంప్లైంట్ ఉంటే హైడ్రా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.





## కర్రెగుట్టలో 31 మంది నక్సల్స్‌ను హతమార్చాం

ప్రజాగొంతుకడెస్క్నక్సలిజాన్నిఅంతం చేయడంలో భాగంగా భద్రతా దళాలు ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట కొండల (కెజిహెచ్) వద్ద నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది నక్సల్స్‌ను హతమార్చాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం ప్రకటించారు.అమిత్ షా ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించారు. కఠినమైన వాతావరణం, కఠినమైన భూభాగంలో నిర్వహించిన 21 రోజుల ఆపరేషన్‌లో భద్రతా సిబ్బందిలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని షా పేర్కొన్నారు. సిఆర్‌పిఎఫ్, ఎస్‌టిఎఫ్, డిఆర్‌జి యూనిట్ల ధైర్యాన్ని ఆయన ప్రశంసించారు.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయ్



ప్రజా గొంతుక డెస్క్ కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి.. అలాంటి వారికి తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.తెలంగాణలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. మే నెల నుంచి రేషన్ తీసుకునేందుకు అర్హులంటూ ప్రభుత్వం లబ్ధిదారులు అందరికీ.. మెస్సెజ్‌లు కూడా పంపించింది.. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని.. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల (రేషన్ షాపు) నుంచి మే కోటా బియ్యం పొందవచ్చని అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు నెంబర్ తో సహా మెస్సెజ్ లు వచ్చాయని.. వారు స్టేటస్ ను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. అలాగే.. దరఖాస్తు చేసుకున్న వారు మీ సేవాలో ఇచ్చిన రిఫరెన్స్ నంబర్ ఆధారంగా స్టేటస్ ను చెక్ చేసుకోవచ్చు..

## మంత్రిపై కేసు నమోదు చేయండి

ప్రజా గొంతుక డెస్క్ ఆపరేషన్ సిందూర్ సమయంలో కీలకంగా వ్యవహరించిన సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీ పై మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.వ్యవహారంలో ఆయనపై కేసు నమోదు చేయాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. ఎట్టిపరిస్థితుల్లోనూ నాలుగు గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించినట్లు సమాచారం.



## స్వాతంత్ర్యం ప్రకటించుకున్న బలూచిస్థాన్

ప్రజా గొంతుక డెస్క్ పాకిస్తాన్‌కు మరో బిగ్ షాక్ తగలింది. గత కొంతకాలంగా తమను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయాలని పాక్ పై పోరాటం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది.కాగా, తమ సహజ వనరుల దోపిడీ, రాజకీయ హక్కుల ఉల్లంఘన, పాక్ సైన్యం చేస్తున్న అణచివేతలపై బలూచ్ కొన్నేళ్లుగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. తమ హక్కుల కోసం బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఈ ఉద్యమంలో ప్రముఖ సాయుధ సంస్థగా కొనసాగుతుంది. ఇది పాకిస్తాన్ సైన్యంతో పాటు మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తూ స్వతంత్ర బలూచిస్తాన్ కోసం పోరాటం చేస్తుంది. ఈ క్రమంలోనే ఈరోజు స్వతంత్ర దేశంగా అవతరించినట్లు ప్రకటించుకుంది. అలాగే, నూతన ప్రభుత్వ ఏర్పాటుకు తాము కసరత్తు చేస్తున్నామని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ కు ఫోటోలు, జాతీయ చిహ్నం, జాతీయ గీతానికి సంబంధించిన వీడియోలను బలూచిస్తాన్ రిలీజ్ చేసింది. అలాగే, భారత్ సహా ఇతర దేశాలు తమ కొత్త బలూచిస్తాన్ దేశానికి వచ్చి ఎంబసీలను ఏర్పాటు చేయాలని కోరింది.

## తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి పుష్కరాలు

ప్రజా గొంతుక డెస్క్ సరస్వతీ నది పుష్కరాలకు సమయం ఆసన్నమైంది. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం పుష్కరాల కోసం ముస్తాబైంది. బుధవారం రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించడంతో పుష్కర కాలం మొదలవుతుంది.15వ తేదీ గురువారం సూర్యోదయం నుంచి ఈనెల 26వ తేదీ వరకు 12రోజులుపాటు పుష్కరాలు కొనసాగుతాయి. ఉత్తరాదిలో ప్రయాగ వద్ద, దక్షిణ భారతదేశంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరిస్తారు. ముఖ్యమంత్రి రాకకోసం హెలీప్యాడ్ తయారైంది. కాన్వాయ్ ద్వారా సరస్వతీ ఘాట్ కు చేరుకునేలా ఇరువైపులా బారికేడ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. పుష్కరాలను రాష్ట్ర పండుగ మాదిరిగా నిర్వహించాలని సర్కార్ భావిస్తోంది. దేశం నలుమూలల నుంచి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు రూ.35కోట్లు ఖర్చు చేస్తోంది. ఇప్పటికే పుష్కరాల మొబైల్యాప్, వెబ్ సైట్ రెడీ చేసింది. ఈ పుస్కరాలకు రోజు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. గతంలో 2013లో సరస్వతి పుష్కరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి పుష్కరాలు ఇవే కావడం గమనార్హం.



## పలు వివాహ వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/మల్దకల్ గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్,గట్టుఅయిజ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడంజరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ , పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ విష్ణు, నాయకులు చక్రం రెడ్డి, చంద్రశేఖర్, శేషం పల్లి నర్సింహులు , పెద్దపల్లి అజయ్, వెంకటన్న, రాయుడు, కొంకతి నరేందర్, మధు నాయకి, తిమ్మరాజు , ప్రవీణ్, తిమ్మప్ప, జయరాజ్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నర్సింహారావు సేవలు మరువలేనివి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండలం మోటమర్రి మాజీ ఎంపిటిసి సిపిఐ నాయకులు మరీదు నర్సింహారావు సేవలు మరువలేనివని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మండలంలోని మోటమర్రి గ్రామంలో నరసింహరావు 5వ వర్ధంతి సభను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ముందుగా నర్సింహరావు స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా ఎంపిటిసిగా మోటమర్రి గ్రామానికి నరసింహరావు విశేష సేవలు అందించారని అన్నారు. నర్సింహరావు నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకునిగా నీతికి నిజాయితీ మారుపేరుగా నిలిచారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాన్ని తూచా తప్పకుండా అమలు చేసే వారిలో నర్సింహారావు ముందు వరుసలో ఉంటారని ఆయన తెలిపారు. నర్సింహారావు మృతి అట్టడుగు వర్గాలకు తీరని నష్టం కలిగించిందన్నారు. మోటమర్రి గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రసంనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బుర్రి నాగేశ్వరరావు శాఖ కార్యదర్శి వంగాల కృష్ణ మండల నాయకులు మరీదు మల్లయ్య, మరీదు నాగేశ్వరరావు నాయుడు రంగమ్మ, సొసైటి డైరక్టర్ మరీదు శ్రీనివాసరావు నర్సింహారావు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మధిర నిదానపురం, రొంపిమల సిద్దినేని గూడెం వంగవీడు జిలుగుమాడు దెందుకూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 6 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మదిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జహంగీర్ మాగం ప్రసాద్ కోట నాగరాజు మైలవరపు చక్రి ఎర్రగుంట రమేష్ బండారు నరసింహారావు మెండెం ఎంకన్న ఓబుల లక్ష్మారెడ్డి జింకల కోటేశ్వరరావు దూదేకుల జానీ మొదలగువారు పాల్గొన్నారు

## ఎర్రుపాలెం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సీఎం




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రతి ఇంటికి ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాంఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు మోసం చేశారు రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం రైతు రుణమాఫీ రైతు భరోసా రాజీవ్ యువ వికాసం సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికి వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర నియోజకవర్గము ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసారు, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు.ఆదాయం లేకపోయినా అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తాం అన్నారు. ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మిస్తున్నామని ఇ 0దుకు 22,500 కోట్లు కేటాయించాం అన్నారు. అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్తు పామ్ ఆయిల్ అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల పుట్టి లేనివాడు అందజేశాం అన్నారు. రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో పెద్ద రోగం వస్తే ఇల్లు వాకిలి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. రాజు ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాం ఆధారంగా కొత్త చికిత్సలను చేర్చాం రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న పెద్ద భరోసా ఇది అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాం అన్నారు. ఈ పాఠశాల నిర్మాణానికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పిల్లలు చదువుకుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ చేస్తున్నాం అన్నారు. 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రారంభించామని జూన్ 2న సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు.

## గుర్రాల అఖిలను ఘనంగా సన్మానించిన బానోతు కొండ



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్ర%శీ% స్థానిక ఎస్సీ కాలనీ కి చెందిన గుర్రాల అఖిలను బోనకల్ మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన గుర్రాల తిరుపతిరావు ప్రవల్లిక దంపతుల కుమార్తె అఖిల. 2014లో తల్లి ప్రవల్లిక మృతి చెందటంతో తాతయ్య అమ్మమ్మ అయిన బోనకల్ గ్రామానికి చెందిన అంతోటి ఆదినారాయణ లక్ష్మీల వద్దే పెరుగుతోంది. ప్రాథమిక విద్య కూడా బోనకల్ లోనే పూర్తి చేసింది. బోనకల్ ఉన్నత పాఠశాల నందు కూడా పదవ తరగతి ఫలితాల్లో 8,5 పాయింట్స్ సాధించి ప్రథమ శ్రేణిలో నిలిచింది. ఆర్ జె సి ఎంట్రన్స్ రాసి పాల్వంచ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో సీటు సాధించింది ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి పూర్తి చేసింది. అక్కడ కూడా1000 మార్కులకు గాను 920 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో నిలిచింది. ఎటువంటి కోచింగ్ లేకుండా ఎంసెట్ రాసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో అఖిల రాష్ట్రస్థాయిలో 20,840 ర్యాంకు సాధించి అగ్రికల్చర్ విభాగంలో అర్హత సాధించింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అఖిలకు బహుమతిని అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ అఖిల భవిష్యత్తులో ఉన్నత చదువులు కోసం ఆర్థిక అవసరం ఉంటే తన వంతు సహాయం తప్పనిసరిగా చేస్తానని భరోసా ఇచ్చారు. తాత ఆదినారాయణ తన కూతురు ప్రవల్లిక మృతి చెందటంతో మనవరాలు అఖిలను తీసుకువచ్చి ఆమె బాధ్యతను భుజాన వేసుకున్నాడు. మనవరాలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని లక్ష్యంతో పట్టుదలతో చదువుకు పంపించారు. మేనమామ అంతోటి రవి ప్రసాద్ కూడా తన మేనకోడలు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారు. వారి కోరిక ఆశయలకు అనుగుణంగా అఖిల కూడా చదువులో రాణిస్తూ ముందుకు సాగుతుంది. ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి ఫలితం సాధించడం తోపాటు ఎంసెట్ లో కూడా రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించటంతో వారి కళ్ళల్లో ఆనందం వెల్లి విరిసింది. ఈ కార్యక్రమంలో అంతోటి రవి ప్రసాద్ నాగరాణి లక్ష్మి ఆదినారాయణ మాజీ ఎంపీటీసీ మంద హైమావతి ఇరుగు పుల్లారావు( ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్ సి ఇంచార్జ్) తెళ్ళురి రమేష్( టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి) గుద్దెటి మనోజ్ బంకా పవన్ అంతోటి అంజయ్య( ఆర్టిసి కండక్టర్) అంతోటి గోపి తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో పాల్గొన్న..

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/మల్దకల్గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలంలోని మద్దెలబండ,నీలిపల్లి, మల్దకల్, గట్టు మండలం గంగిమాన్ దొడ్డి, అయిజ మండలం భూంపురం గ్రామలలో పలు వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,పెదొడ్డి రామకృష్ణ,గౌస్, మా బాషా,సిక్కిల మల్దకల్, చిన్న కిష్టన్న,ప్రకాష్, వెంకటన్న,సంతోష్,తుమ్మల నర్సింహులు,వీరేష్, నందిన్నె రాజశేఖర్ తదితరులు ఉన్నారు

## అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కుటుంబంలో అమ్మాయి పుడితే పండుగ చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు.మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో బుధవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు ఖమ్మంపాడు గ్రామానికి చెందిన షేక్ అమీర్ మనీషాబేగం దంపతుల కుమార్తె షేక్ రైనా జన్మనివ్వగా వారి తల్లిదండ్రులకు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆమె ఇంటికి వెళ్లి మిఠాయి స్వీట్ బాక్స్ పండ్లు చిన్నారికి నూతన దుస్తులు అందించి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధిర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు వారు మాట్లుతూ ఆడపిల్ల పుట్టటం అదృష్టమని మా ఇంట్లో పుట్టిన ఆడపిల్లను మగ పిల్లోడుతో పాటు సమానంగా చూడాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వి ఐసిడిఎస్ సీడీపీఓ బాల త్రిపుర సుందరి గ్రామ కార్యదర్శి ఏ అర్చన ఐసిడిఎస్ సూర్వైజర్లు కె జ్యోతి కుమారి టి సుజాత కుమారి అంగన్వాడి టీచర్లు ఎం పద్మజ.పి సావిత్రి నాగలక్ష్మి పి కృపమ్మ ఆశ వర్కర్ నాగూర్ బి ఏఎన్ఎం భారతి హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్న

# మల్కాజిగిరి.. డిసిపి పివి పద్మజ

మేడిపల్లి మండలం/ప్రజా గొంతుక ప్రతినిధి 14/5/2025మేడిపల్లి మండలం పోలీస్ పరిధిలో మంగళవారంరాత్రి 8 గంటలకు శ్రీమతి పివిపద్మజ, డి. సి.పి, మల్కాజిగిరి జోన్ , ఏ.డి. సి.పి, మల్కాజిగిరి జోన్ , ఏ సి పి మల్కాజిగిరి డివిజన్ గారి ఆద్వర్యంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతాప్ సింగారం విలేజ్ లోని డబల్ బెడ్రూం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఉన్నందున, 262 మంది పోలీస్ పర్సనల్ (మల్కాజిగిరి డివిజన్ లోని లా అండ్ ఆర్డర్ పోలీస్ మరియు ట్రాఫిక్ పోలీస్ , మల్కాజిగిరి జోన్ సి సి ఎస్, మల్కాజిగిరి జోన్ ఎస్ఓటి,మల్కాజిగిరి జోన్ కమ్యూనికేషన్ పోలీస్) తో కార్డాన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. అలాగే అక్కడ ఉన్న ప్రజలకు ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాలని, ఏదైనా ఉంటే డయల్ 100 ద్వారా పోలీస్ వారికి సమాచారం అందించాలని చెప్పడం జరిగింది. ఇందులో బాగంగా మేడిపల్లి పోలీస్ వారు 19.6 లీటర్ల లిక్కర్ ,40 చిన్న సిలిండర్లు, గుట్కా ప్యాకెట్లను మరియు సరైన పత్రాలు లేని 24 టూ-వీలర్లు, 3- ఆటోలు లను స్వాదీనపరుచుకున్నాము. అలాగే 10 మంది అనుమనితులను, 5 మంది రౌడీ లను అదుపులోనికి తీసుకోవడం జరిగింది.




మేడిపల్లి సిఐ ఆధ్వర్యంలో

# ఆకస్మిక తనిఖీలు

మేడిపల్లిమండలం/ప్రజా గొంతుక ప్రతినిధి14/5/2025ప్రజల భద్రతను, సంక్షేమమును దృష్టిలో ఉంచుకొని మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మేడిపల్లి మెయిన్ రోడ్ లో ఆర్టీసీ బస్సులు, ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను వారి లగేజీలను చెక్ చేసి ,ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు .ఈ సందర్భంగా మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినట్లయితే అనుమానాస్పద వస్తువులు, ఉన్నట్లయితే, వేరువేరు రాష్ట్రాలకు సంబంధించిన వ్యక్తులు ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వడానికి డయల్ 100 కు సంప్రదించగలరని ప్రజలకు సూచనలు చేశారు

# శ్రీశ్రీశ్రీ కర్రెమ్మ రామమ్మ మరియు మాశమ్మ అవ్వ దేవర్ల మహోత్సవానికి హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్



ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ కర్రెమ్మ రామమ్మ మరియు మాశమ్మ అవ్వ దేవార్ల మహోత్సవానికిహాజరై,అవ్వ వార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులను పొందారు... అనంతరం, నరసింహులు గారి ఆహ్వాన మేరకు వారి స్వగృహం నందు ఏర్పాటుచేసిన తేనెటీ విందును స్వీకరించారు....ఈ కార్యక్రమంలో మోనేష్,డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు, వామన్ పల్లి రాముడు,గోవర్ధన్,ప్రహ్లాద్,గోవిందు, వీరన్న,బల్గేర దుబన్న, నర్సింహులు,కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద యువతి వివాహానికి

# ఆర్థిక సాయం

## అందించిన పద్మశాలి యువజన సంఘం - రాయికల్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన పద్మశాలి నిరుపేద యువతి సామల భులక్ష్మి కీ శే, భూ లక్ష్మణ్ కూతురి వివాహానికి పద్మశాలి యువజన సంఘం సభ్యులు 5116/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్ , కోశాధికారి బొమ్మకంటి నవీన్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సతీష్, సింగని సతీష్, సహాయ కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్ మరియు హనుమాన్ వాడ పెద్దలు సిరిపురం రఘు,సామల్ల సత్యనారాయణ మరియు సామల్ల రాజేశం గారు పాల్గొన్నారు

# ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



అమ్మాయి జన్మిస్తే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలిమగవారితో సమానంగా ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు.ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ సమాజంలో ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానాల్లో ముందు ఉంటున్నారని అడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లుగా నిలుస్తుందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో కోటేశ్వరి కుటుంబ సభ్యులు అంగన్ వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు కలిసి రంగుల ముగ్గులతో వాకిలిని మామిడి తోరణాలతో ఇంటిని ఆందంగా అలంకరించి కలెక్టర్ కు ప్రత్యేక ఆహ్వానంగా ఘనంగా స్వాగతించారు. గూడూరు కోటేశ్వరి- లక్ష్మినారాయణ రెడ్డి దంపతులకు 16 ఏప్రిల్ 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ తాతయ్య అమ్మమ్మ, తాతయ్య లను కలిసి స్వీట్ బాక్స్ ఫ్రూట్స్ సర్టిఫికెట్ పాపకు నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పూలతో ముస్తాబుచేసిన ఊయలలో పాపను ఉంచి, ఊయలను ఊపుతూ చిన్నిపాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. ప్రపంచానికి ఆడపిల్లల అవసరం ఏలాంటిదో వివరించారు. మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు అమలు చేసే విధానంకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.ఆశా కార్యకర్తలు అందరూ కలిసి ఆడబిడ్డ సంరక్షణ అవగాహన కల్పించే విధముగా పాట రూపంలో పాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, కుటుంబం భరోసా ఉండాలని తెలిపారు. ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి మొదటి మూడు స్థానాల్లో వారే ముందు ఉంటున్నారని మహిళలు అంతరిక్షానికి వెళ్లి వస్తున్న తరుణంలో తల్లిదండ్రులు తమ ఇంట్లో జన్మించిన ఆడపిల్లలకు అండగా ఉండి ఎదగనిచ్చి, మంచిగా చదివించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఆడపిల్లలు ఉన్న ఇల్లు ఆనందాలతో నిండి ఉంటుందని మగ పిల్లల కంటే ఎక్కువగా ప్రేమ ఆప్యాయతతో ఉంటారని వారిని ఎదగనిచ్చి సమాజంలో ఒక స్థాయిలో ఉండేందుకు అండగా నిలవాలని అన్నారు. అమ్మాయిలకు మంచి జీవితం అందించేందుకు ఆడబిడ్డలను గొప్పగా ఎదగనివ్వాలని మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని అమ్మాయి పుడితే ఇంటికి దేవత వచ్చిందని భావించాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ మా ఇంటికి కలెక్టర్ వచ్చి పాపకు ఆశీస్సులు అందించి పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని కలెక్టర్ చెప్పిన విధంగా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు

## కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల్ బుధవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులను ఆహ్వానిస్తూ రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ మైనార్టీ, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల్లో 2025-2026 విద్యాసంవత్సరానికి 5, 6, 7, 8 తరగతులు,ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి టిజిఏంఆర్ఈఐఎస్ అధికార వెబ్సైట్ టిజిఎమ్ఆర్ఈఐఎస్ తెలంగాణా.సి జి జి.జి ఓ వి.ఇన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రవేశాల వివరాలు,దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 7207998985 లేదా 7331170829 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.జోగులాంబ గద్వాల్ జిల్లాలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు నిషా పార్విన్ (989 %-% ఎంపీసీ),ముస్కాన్ బేగం (994 %-% బైపీసీ రాష్ట్ర 4వ ర్యాంకు), జనీరా తబస్సుం, అల్ఫియా, చాంద్ బీలు ఉత్తమ ఫలితాలు సాధించడాన్ని జిల్లా కలెక్టర్ అభినందించి, ఈ విజయాలు మైనారిటీ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ పార్వతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మదర్ థెరిస్సా సేవ సదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర వాస్తవ్యులు పిల్లి రమేష్ నాలుగో వర్ధంతి సందర్భంగా వారి అమ్మ పిల్లి శౌరమ్మ మరియు కుమారులు పిల్లి జాన్ పిల్లి జాయ్ లు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. పిల్లి రమేష్ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మరియు రమేష్ లేని లోటును తీర్చివారి కుటుంబసభ్యులకు ఆదరణ ఇవ్వాలని కోరుకుంట్టూ మానసిక దివ్యాంగ పిల్లల తరుపున దేవుని ప్రార్థిన్నాము పిల్లి శౌరమ్మ మీ కుమారుని జ్ఞపకము చేసుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర. 8328226423 9000328300.

# వీరమరణం పొందిన జవాన్ సందీప్‌కులిచామకూర మల్లారెడ్డి మూడు లక్షల ఆర్థిక సహాయం

మేడిపల్లి మండలం /ప్రజా గొంతుక ప్రతినిధి

మేడ్చల్ నియోజకవర్గం లోని ఘట్కేసర్ కు చెందిన సి ఆర్ పి ఎఫ్ ఏ ఆర్ జె వన్ తిక్క సందీప్ సన్ ఆఫ్ అశోక్ ఈనెల 8 శుక్రవారం ములుగు జిల్లాలోని కర్రగుట్టలో పరిసర ప్రాంతాల్లో నక్సలైట్ పేల్చిన మందు పాతర లో వీరమరణం పొందారు. ఈ సందర్భంగా ఈరోజు మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి వారి కుటుంబాన్ని కలిసి వారిని పరామర్శించి వారి కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక సాయం అందించారు. అలాగే సందీప్ భార్య ఎమ్మెల్సీ కంప్లీట్ చేసుకుని ఉందిప్రభుత్వం తరఫున కచ్చితంగా ఒక మంచి ఉద్యోగం ఇస్తుంది. అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు



## ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు మరియు గౌరవ వేతన ఉద్యోగుల దరఖాస్తుల ఆహ్వానం

# కలెక్టర్ బి యం సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్



జోగులాంబ గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ మరియు గౌరవ వేతనం కింద పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 10 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 19 సీనియర్ రెసిడెంట్లు, 05 ట్యూటర్ పోస్టులకు ఈనెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు కాంట్రాక్టు పద్ధతిలో, సీనియర్ రెసిడెంట్లు, ట్యూటర్లు గౌరవ వేతనం క్రింద పనిచేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఈనెల 28వ తేదీన వాక్ - ఇన్ ఇంటర్వ్యూ లకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు హెచ్ టి టి పి ఎస్://గద్వాల్.తెలంగాణ.జి ఓ వి.ఇన్ వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.

# టిడిపి పార్టీ మహా వృక్షం లాంటిది

రాపోలు నరసింహా ఎన్నికల పరిశీలకులు  ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటప్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల శాఖల మున్సిపాలిటీ గ్రామ శాఖల కమిటీల వివరాలు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాపోలు నరసింహా కు అందజేయడం జరిగింది.ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ సమక్షంలో జరిగినది.ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు రాపోలు నరసింహ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చౌటప్పల మండల తెలుగుదేశం పార్టీ కేంద్రంలో ఈరోజు కమిటీల వివరాలు మాకు అందజేసినారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఉద్భవించినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక మహా వృక్షం లాంటిది అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను తయారు చేసే పార్టీగా గుర్తింపు పొందినది తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి ప్రతి కార్యకర్తకు గౌరవభావం మిగతా పార్టీలు వాళ్లు ఇస్తుంటారు తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో 21 సంవత్సరాలు అవుతుంది పార్టీ ప్రభుత్వంలో లేకుండా అయినా తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలు బలంగా ఉన్నారు . కష్టపడి పనిచేస్తే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇస్తుంది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల పరిశీలికలు ఆకుల శంకరయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,మారగోని అశోక్ గౌడ్,ఎడ్ల రామ్ రెడ్డి,కార్య నిర్వాహ కార్యదర్శి తడక కోటేష్, మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బోసి నరసింహా గోశిక పాండు, తూర్పునూరు శ్రీనివాస్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిరివేరు రాజు మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవింద చారి మండల రైతు విభాగ అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి నూనె వెంకటేష్ భువనగిరి కుమార్ గుర్రం యాదగిరి బుర్ర అయోధ్య గుర్రం నరసింహ తీగుళ్ల ఐలయ్య కందగట్ల హరికృష్ణ ఆకుల శంకరయ్య గుర్రం కృష్ణయ్య మంద ప్రభాకర్ రెడ్డి అంతటి కృష్ణయ్య భూతం యాదయ్య కొయ్యడ స్వామి ఎస్ లింగోటం నరసింహ ఇట్టి కార్యక్రమానికి మునుగోడు మండలం నుండి బొడ్డుపల్లి సత్తయ్య వీరమల్ల అశోక్ సైదులు గట్టుప్పల్ మండలం నుండి ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.



# అనాధ వృద్ధురాలికి గ్రామ పంచాయతీ సెక్రటరీ అంత్యక్రియలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్

అయిజ మండలం వెంకటాపురం గ్రామంలోమల్లమ్మ అనే అనాధ వృద్ధురాలు పాము కాటుకు గురై మృతి చెందడంతో పంచాయతీ సెక్రటరీ స్వాతి గ్రామ ప్రజలతో కలిసి ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.అంత్యక్రియలను దగ్గరుండి నిర్వహించడం తో పంచాయతీ సెక్రెటరీ స్వాతి గారిని గ్రామ ప్రజలు ప్రశంసించారు.




## పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న.-ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల నియోజకవర్గంలోని ఈరోజు ఆయా మండల పరిధిలోని పలు గ్రామాలలో వివాహ శుభకార్యానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు విష్ణు,ప్రేమ్ రాజ్,చిన్న రాముడు, రాజు, వెంకట్రాములు, వెంకటేష్, మీసాల కిష్టన్న, గొర్ల తిమ్మప్ప, బంగి పరుష, బీచుపల్లి, భూపతి నాయుడు, నాగేష్, కార్తీక్,దొడ్డన్న,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గట్టు ఎంపీడీఓ ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్

గట్టు మండలంలోని పెంచికలపాడు గ్రామములో ఈరోజు ఉదయం పర్యటించి ఇందిరమ్మ ఇల్లు రాని వారు నిజమైన అర్హులను గుర్తించాలని అదనపు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గట్టు ఎంపీడీఓ చెన్నయ్య గారు సందర్శించి మరియు ప్రతి ఇంటికి వెల్లి వారితో మాట్లాడి పరిశీలించడం జరిగింది.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫిరోజ్ గారు మరియు పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు హాలింపాషా ఉన్నారులి

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 వేలు ఇవ్వాలిసిఐటియు జిల్లా నాయకులుజెర్రిపోతులధనంజయ


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూర్ మండలంలో సిఐటి జిల్లా నాయకులు జేరిపోతుల ధనుంజయ మాట్లాడుతూ

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం, రూ:లు.26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ అన్నారు. చండూరు మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో కలిసి ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం రైతాంగం పెద్ద ఎత్తున సిద్ధం కావాలని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర 2 పిఆర్ సి లో కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన అన్నారు. మున్సిపల్ శాఖలో వివిధ భాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి నైపుణ్యం గుర్తించి జవాన్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్ కల్పించాలని ఆయన అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కోడ్ ల ను రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ చండూరు అధ్యక్షులు కత్తుల సైదులు, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, బిపంగి నాగరాజు, కలమ్మ, అలివేలు, రవమ్మ, చంద్రమ్మ, రమేష్, రేణుక, ముత్తమ్మ, ఎల్లమ్మ, రజిత, బక్కమ్మ,యాదయ్య, చిన్న రాజు, పెద్ద వెంకన్న, కృష్ణయ్య, సుధాకర్,వెంకన్న, రాము, రామచంద్రం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహలకు హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించిన మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ):



మాల్ జయ గార్డెన్ లో యరగ%శీ%డ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జి యాదయ్య మరియు పద్మమ్మ కూతురు భవాని మరియు రాజు గౌడువివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.జెపి మహల్ , మాల్ గార్డెన్ లోయరగండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి కృష్ణయ్య సాలమ్మా,కూతురు పార్వతమ్మగారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించండం జరిగింది.కొట్టాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్ సాగర్ మరియు శాంతి ముగ్గురు కుమారులనూతన పట్టువస్త్రాలకరణ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, నామాపురం మాజీ సర్పంచ్లు కంచుకంట్ల సంపత్,గంట యాదయ్య,మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ వనపర్తి యాదయ్య,నందికొండ లింగారెడ్డి,సిపిఐ మాజీ ఉపసర్పంచ్ బుర్ర శేఖర్,మాజీ ఎంపీటీసి ఎర్పుల శ్రీశైలం,గ్రామశాఖ అధ్యక్షులు కురంపల్లి జంగయ్య,మండల నాయకులు,నూనె వెంకటేష్, గంట ముత్యాలు, సిలువేరు యాదయ్య, బొమ్మిడి దర్శన్రెడ్డి, వల్లపు సైదులు, గ్యార వెంకటేష్,రామిడి సంతోష్ కుమ్మరి నారయ్య,మారయ్య,మేతరీ యాదయ్య,బీరం శ్రీనివాసరెడ్డి,పుప్పాల అబ్బయ్య, గంట గణేష్, గంట కిరణ్,పెంబళ్ల మల్లేష్,గంటవెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొంతి గ్రామంలో మహేష్ గుప్త ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 14:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన వడ్డే శేఖర్ ఆకస్మికంగా చనిపోవడం జరిగింది. శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు దొంతి గ్రామ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం స్వామి రావు పల్లి గ్రామానికి చెందిన రాజు ప్రియాంక దంపతుల కూతురు వైష్ణవి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గాహ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# 50 వసంతాల అరుణోదయ స్ఫూర్తి సభ విజయవంతం

**ప్రజా గొంతుక హైదరాబాద్**







–సబికుల్ని ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు –అరుణోదయ 50 వసంతాల ఆడియో సిడి ఆవిష్కరణ. –ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుండి విచ్చేసిన ఉద్యమకారులు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్)1974 మే,12 న ఏర్పడి నేటికీ 50 వసంతాలు పరిపూర్తి చేసుకున్న సందర్భంగా 2025 మే, 12 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన స్ఫూర్తి సభ విజయవంతమైంది. ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన సాహిత్య వేత్త,పరిశోధకుడు అరుణోదయ మిత్రుడైన కామ్రేడ్: (ముత్యం స్మారక హాల్, ఎస్వీకే) లో జరిగిన సభకు ముందు సుందరయ్య పార్క్ నుండి వీ ఎస్ టీ హాల్ వరకు వందలాది మందితో కళా ప్రదర్శన సాగింది. అరుణోదయ జెండాలు ధరించిన కళాకారులు ఎర్ర చీరలతో, దోతులుకట్టి, గొంగళ్లను భుజాన వేసుకొని చేతిలో జెండాలు పట్టుకొని, నృత్యాలు చేస్తూ, సాంప్రదాయ కళాకారులు వెంటరాగా అత్యంత ఉత్సాహంగా సాగింది. అనంతరం ఖమ్మం జిల్లాకు చెందిన అరుణోదయ సీనియర్ కళాకారుడు, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్: రాములు అరుణోదయ జెండాను ఎగరవేశాడు. అమరుల స్తూపం చుట్టూ బారులు తీరిన కళాకారులు ఎర్రజెండాకు, అమరవీరులకు లాల్ సలాములు చెబుతూ విప్లవ గీతాలు ఆలపించారు. తమ్మారెడ్డి భరద్వాజ, దివి కుమార్, ఏకే ప్రభాకర్, ఎనిశెట్టి శంకర్, కొల్లాపురం విమల, భుజంగరావు, ప్రొఫెసర్ లక్ష్మి, అంబిక,అనిత,మల్సూర్,రాకేష్, జీవన్ కుమార్,కట్టా భగవంత రెడ్డి, విరసం వరలక్ష్మి, పవన్, సంతోష్, డప్పు భాస్కర్ లు తదితరులు వేదికపై నుండి సభకు అభివాదం చేశారు.అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏ సీ ఎఫ్) రెండు తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు: కామ్రేడ్ విమలక్క సభకు సభాధ్యక్షురాలుగా వవహరించారు. అరుణోదయ,పి డి ఎస్ యు, పి ఓ డబ్ల్యూ మూడు విప్లవ ప్రజాసంఘాలకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా అరుణోదయ ఆడియో, వీడియో పాటను రూపొందించగా కామ్రేడ్ అంబిక పాటను ఆవిష్కరించారు. అరుణోదయకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా సావనీర్ పుస్తకాన్ని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముద్రించగా అట్టి పుస్తకాన్ని ఎనిశెట్టి శంకర్ ఆవిష్కరించడం జరిగింది.తమ్మారెడ్డి భరద్వాజ (సినీ దర్శక, నిర్మాత) మాట్లాడుతూ... 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అరుణోదయకు ముందుగా అభినందనలు తెలిపారు. అరుణోదయ తన ఆశయసాధనలో మరింత శక్తిని పొందుకొని ముందుకు కదిలి సాగాలన్నారు. దివి కుమార్ (జన సాహితి అధ్యక్షులు) మాట్లాడుతూ... నక్సల్బరి ఉద్యమం నుండి శ్రీకాకుళం, గోదావరిలోయ ఉద్యమాల ప్రేరణతో అరుణోదయ సంస్థ 1974 లో ఆవిర్భవించడం జరిగిందన్నారు. సాంస్కృతిక రంగంలో జీవితకాలం కృషి చేసిన వారు ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాలు ముందుకు సాగాలన్నారు. 50 ఏళ్ల సాంస్కృతిక ఉద్యమం అనేక అనుభవాలనుంచిందన్నారు. ఫాసిజంపై పోరాడాల్సినటువంటి అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో అందరం కలిసి ముందుకు సాగాలన్నారు. జీవన్ కుమార్ (మానవ హక్కుల వేదిక) మాట్లాడుతూ... పాట ప్రజలది, కష్టజీవులదన్నారు.అరుణోదయ పాటను ప్రజల నుండి సేకరించిందన్నారు. అందులో రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలను చొప్పించి మళ్లీ ప్రజల దగ్గరకు పాట రూపంలో అరుణోదయ తీసుకెళ్లిందన్నారు.పాట సమాజాన్ని చాలా ప్రభావితం చేసిందన్నారు. రైతుల గురించి, స్త్రీల గురించి, పీడిత ప్రజల గురించి అనేక పాటలను అరుణోదయ ముందుకు తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా కొనియాడారు అరుణోదయ తన కృషి ఇంకా ముందుకు కొనసాగించాల్సి ఉందని అన్నారు. మనమందరం సంస్థకు అండగా ఉండాలని, పాటను ప్రజల దగ్గరికి తీసుకెళ్లడానికి పరిశోధనలు జరగాలని అన్నారు. ప్రొఫెసర...కొండా నాగేశ్వరావు మాట్లాడుతూ... 50 ఏళ్ల కాలంలో అరుణోదయ ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. ఈ క్రమంలో అనేక అడ్డంకులు,నిర్బంధాలను ఎదుర్కొన్నదన్నారు. ప్రజా ఉద్యమాలలో అరుణోదయ ఉందన్నారు. అరుణోదయ తన మాటను, పాటను ప్రజలకు అంకితం చేసిందన్నారు. అరుణోదయ ప్రజా సాంస్కృతి ఉద్యమాన్ని తన భుజాలపై మోసి ఉపా కేసులను ఎదుర్కొందన్నారు. పాలకులు కగార్ పేరు మీద ప్రజల పైన యుద్ధం చేయడం సరైనది కాదన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన పోరాటాలు, బహుజన బతుకమ్మ బతుకమ్మ లాంటి ఎన్నో కార్యక్రమాలను అరుణోదయ ముందుకు తీసుకొని వెళ్ళింది అన్నారు. పాట ద్వారానే రాజకీయ, ఆర్థిక, సామాజిక, అంశాలను ప్రజలకు సులభంగా అర్థం చేయించగలరని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కృషిని విమలక్క బలంగా చేస్తుందని తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. సాంస్కృతిక ఉద్యమంలో ప్రజల కోసం ప్రాణాలర్పించిన కళాకారులు ఎందరో ఉన్నారని వారందరికీ జోహార్లు అర్పించారు. నేడు పాటలపై, మాటలపై నిర్బంధం కొనసాగుతుందన్నారు.50 ఏళ్ల ప్రస్థానం చిన్న విషయం కాదన్నారు. ఎన్నో ఆలోచనలు, అనుభవాలను, ఆటంకాలను, దాడులను సమీక్షించుకొని మరింత శక్తితో ప్రజల కలలు నెరవేర్చేందుకై ముందుకు సాగాలని,దోపిడీ,పీడనలను ఎదిరించడానికి ప్రజా సంస్కృతిని నిర్మాణాన్ని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఎనిశెట్టి శంకర్ మాట్లాడుతూ... 1970 దశకంలో ఏర్పడిన అరుణోదయ సమాజంలో ఉన్న దోపిడీ, పీడలకు వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. అరుణోదయ పీడతుల పక్షాన నిలబడిందన్నారు. కుల పోరాటాలు,పర్యావరణ, బహుజన బతుకమ్మ, స్త్రీల సమస్యలను అరుణోదయ ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో.. రమేష్ పోతుల, ఏపూరి మల్సూర్, రాకేష్, అనిత( అరుణోదయ), ప్రొఫెసర్ కాసిం సార్, మోత్కూరు శ్రీనివాస్, అరుణ పి ఓ డబ్ల్యూ (స్త్రీ విముక్తి ), పట్లోళ్ల నాగిరెడ్డి ఆర్ సీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సుజ్ఞానమ్మ, సుధాకర్ (ఏపీ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ), రాము పవర్ (ముంబాయి ), బిఎస్ రాములు, ప్రొఫెసర్ లక్ష్మి, కాకి భాస్కర్, విరసం వరలక్ష్మి, జిలుకర శ్రీనివాస్, ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న,కోలార్ శాంతమ్మ( కర్ణాటక), రాయలసీమ కళావేదిక వెంకటసుబ్బయ్య, సుంకులు (ఏపీఆర్ఏపి), ఏ ఐ ఎఫ్ టీ సీ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్, ఆంధ్ర ప్రదేశ్ ఏ ఐ ఎఫ్ టీ ఐ రాష్ట్ర నాయకులు కరీం భాష, ఏపీ. పిడిఎస్యు రాష్ట్ర నాయకులు సతీష్, విశాఖ అరుణోదయ నాయకులు మస్తాన్, డప్పు భాస్కర్ ( వస్తాది బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత ), ప్రజా కళామండలి సత్తన్న, అరుణోదయ విజయ్, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## వృషభ రాజుల బలప్రదర్శన ప్రారంభించిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్



అలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండలం మరియు గ్రామ పంచాయతీ పరిధి నందు ఈదమ్మ దేవర సందర్భంగా వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి శ్రీ దొడ్డప్ప గారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన తర్వాత మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప గారు వృషభ రాజుల బలప్రదర్శనకు బహుమతిగా 30వేల రూపాయలను ఇవ్వడం జరిగినది. ఈ ఆనందం రైతుల కోసమే అంటూ ఈదమ్మ దేవర సందర్భంగా మండలం మరియు గ్రామంలో నెలకొన్నటువంటి పండగ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరికి ఈదమ్మ అవ్వ దీవెనలు ప్రతి కుటుంబానికి ఆశీర్వాదకరంగా ఉండాలని రైతులందరికీ ఈ సంవత్సరం పాడిపంటలు మెండుగా కలగాలని విద్యార్థులు యువత వృద్ధులు అందరికీ మంచి జరగాలని పూజా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఉండవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగరాజు, మద్దిలేటి, రమేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిడమర్తి రవి జన్మదిన వేడుకలు నిర్వహించిన నేతలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





కేకు కట్ చేసిన దండోరా నేత కొరిపల్లి శ్రీనివాస్ ఖమ్మం నగర పరిది రేవతి సెంటర్లో మాదిగ ఉపకుల సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ పిడిమర్తి రవి జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికాల లత మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జిల్లా విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం రవికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. పిడమర్తి రవి మాదిగ ఏబిసిడి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేసిన నాయకుడని ఉద్యమ కేసుల్లో ఉండి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ చరిత్ర రవికుందన్నారు ఏబిసిడి సాధించేవరకు 30 ఏళ్లు పోరాడిన చరిత్ర అయిందన్నారు తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థినేతగా అనేక పోరాటాలు చేసిన ఘనత ఆయనది అన్నారు మచ్చలేని నిస్వార్థ నాయకుడగా ఉన్నారని చెప్పారు . ఈ కార్యక్రమంలో ఇటుకల లత విజయకుమార్ జంగం వెంకయ్య కుక్కల కృష్ణ సంగమ్మ లక్ష్మిసురేషు పుల్లూరు శ్రీను బిక్షం ముత్తయ్య రాములు కళావతి పాప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 14 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పోతులబొగుడ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మైసయ్య గత రెండు రోజుల క్రితం బైక్ పై వెళ్తుండగా యాక్సిడెంట్ అవడంతో వారి పరామర్శించిన మైసయ్యకు హాస్పిటల్ ఖర్చులకు అక్షరాల 5000 వేల రూపాయలు తన సొంత డబ్బులు అందజేసిన ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారితో మాట్లాడుతూ ఏ ఆపద వచ్చినా నేను నీకు ఉంటానని భరోసా కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, బిక్షపతి, నర్సింలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 14 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పాంబండ గ్రామానికి చెందిన తాటికొండ శివమ్మ నిన్న మరణించిన విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి అక్షరాల తన సొంత డబ్బులు 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సుక్క శీను, భాస్కర్ రెడ్డి, శివుడు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాలు ఎమ్మార్పీ ధరలకు అమ్మాలి ..

ఏవో మాధవరెడ్డి.ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



ఎరువుల దుకాణదారులు ఎంఆర్పి ధరలకే రైతులకు విత్తనాలు ఎరువులు అమ్మాలని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి సూచించారు బుధవారం గుర్రంపూడ్ రైతు వేదికలు ఫర్టిలైజర్ దుకాణదారుల సమావేశం నిర్వహించి మాట్లాడారు విత్తనాలు ఎరువులు అమ్మేటప్పుడు వివరాలను రికార్డులు పొందుపరచాలని తెలిపారు పత్తి విత్తనాలు రైతులు కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని వరకు అన్నారు మండలంలో ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎరువులు పురుగు మందులు విత్తనాల చట్టాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణ డీలర్లు పాల్గొన్నారు

# వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే కేంద్రాల్లో నిల్వ చేయకుండా సంబంధిత మిల్లర్లకు వెంటనే తరలించాల్సిందిగా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలంలోని ధరూర్,అల్వాలపాడు గ్రామంలోని ఐ.కే.పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి,ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి,కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయ్ డీఎం కు ఆదేశించారు. ధాన్యం రవాణా పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ధాన్యం రవాణా కోసం లారీలను తగిన సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ట్యాబు ఎంట్రీ పూర్తి చేసి,రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎం కు సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,సివిల్ సప్లయ్ డీఎం విమల,ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి,సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.





# నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చి, ఆ ఇచ్చినటువంటి హామీలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన కింద చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఒక్కొక్క వార్డుల్లో సుమారుగా 200 దరఖాస్తులు ప్రజలు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్నారు ఇప్పుడు ప్రజలు పెట్టిన దరఖాస్తులను స్వీకరించకుండా కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వాళ్ళను లబ్ధిదారులుగా ప్రకటించినట్లుగా మాకు తెలిసినది కావున చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చి నిజమైన లబ్ధిదారులని ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించవలసిందిగా భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ డిమాండ్ చేస్తా ఉంది. లేనిపక్షంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకుని మలేష్ యాదవ్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్, వనం ధనంజయ కడారి ఐలయ్య యాదవ్ అమృతం దశరథ ఉడుగు శ్రీశైలం గౌడ్ కంచర్ల వెంకట్ రెడ్డి వరగండి భాను ప్రకాష్ వంగాల రమాకాంత్ వనం హరికృష్ణ పస్తం వెంకటేశం అప్పం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.బ్



# ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని,గట్టు మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించాలని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి మీద చర్యలు తీసుకోవాలని తిరిగి భూములను స్వాధీనం చేసుకోవాలని గట్టు తహసీల్దార్ సలిముద్దీన్ గారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు, ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ మరియు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గట్టు మండల అధ్యక్షులు బలిగేర మోజెష్ అందజేశారు.భూమి లేని దళితులకు సాగు చేసుకోవడానికి ప్రభుత్వ భూములు ఇవ్వాలని,దళితుల భూ సమస్యలు పరిష్కరించాలనీ కోరారు, గట్టు లో ఎస్సిల ఫ్లాట్స్ ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి, అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాలి, అక్రమంగా సహజ వనరులు వాగులలో ఇసుక, ఎర్ర మట్టి, నల్ల మట్టి, కెనాల్ మొరుసునీ అనుమతులు లేకుండా తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వ భూములను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేసి రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయులు, ఆప్తుల మధ్య ఘనంగా లయన్ బుద్ద భాగ్యరాజు జన్మదిన వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 14 :




మెదక్, చేగుంట, తూప్రాన్, 8వ వార్డు, గీతారెడ్డి కాలనీ, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్, ఆత్మీయులు, ఆప్తుల ఆశీర్వాదాల మధ్య లయన్ బుద్ద భాగ్యరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రముఖులు చరవాణి ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. తూప్రాన్ మున్సిపల్, పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ 8వ వార్డులోని నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. భాగ్యరాజుకు దీనితో అటు ప్రముఖుల దీవెనలు, నిరుపేదల ఆశీర్వాదాలు లభించాయి. ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భాగ్యరాజు కు హృదయ పూర్వక అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదిస్తున్నాను అని అన్నారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోన్ లో మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ నీ కోరికలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ మాట్లాడుతూ ఎన్నటికీ తరగని ఆయురారోగ్యంతో జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ 41 ఏళ్లు పూర్తి చేసుకొని 42 వ వసంతంలోకి అడుగుతున్న భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ 42వ నూతన వసంతంలోకి అడుగీడుతున్న శుభసందర్భంలో భాగ్యరాజు నూతన భావాలకు, సరికొత్త ఆలోచనలకు బాటలు వేయాలని ఆశీర్వాదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఒక నూతనత్వాన్ని అపాధించుకుంటూ ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆరోగ్యంగా అష్టఐస్వర్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ ముందుగా కేక్ కట్ చేయించి, తలపాగా ధరించిపిచ్చి పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ బర్త్ డే భాయ్ భాగ్యరాజు కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ సర్పంచ్ గా, ఎంపీటీసీ గా సేవలందించిన మహనీయుడని వారి సేవలను శ్లాఘించారు. నేడు మరో అడుగు ముందుకు వేసి తూప్రాన్ మున్సిపల్ పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ లో 8వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిచి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఆశిస్తూ అస్ర్వాధించారు. భాగ్యరాజు వేసే ప్రతి అడుగు, గడిపే ప్రతి ఘడియ, పలికే ప్రతి పలుకు, చేసే ప్రతి చర్య ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, వడియారం సర్పంచ్ నర్సింలు, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, అర్.ఎం.పి, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, హజార్, సమీర్, గరిగె నర్సింగ్ రావు, కుమ్మరి రమేష్, రాము, ఆకుల కుమార్, బల్ రాంరెడ్డి, మంజు బేరి నాగరాజ్. శేకులు యాదవ్, ఇస్లాంపూర్ వెంకటేష్, అచ్యుత్ రెడ్డి, హరిహర ప్రింటింగ్ ప్రెస్ యాజమాని, జర్నలిస్ట్ మచ్చ యాదగిరి, దొంతి యాదగిరి, డి.సత్యనారాయణ యాదవ్, మహేష్ యాదవ్, లంబ వెంకటేష్, తాటి విశ్వం, కిష్టాపూర్ రవి, అరిగే శ్రీనివాస్, రమేష్ యాదవ్, మోటార్ మెకానిక్ లయన్ రావు, బోయినీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ మండలం ఎల్మకన్నె గ్రామంలోరిలే నిరాహార దీక్ష.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




మునుగోడు నియోజకవర్గం గట్టుపల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో ప్రభుత్వానికి సంబంధించిన భూసేకరణ భూమి ఆక్రమణకు గురి అయిన పట్టించుకోని గట్టుప్పల్ తహసీల్దార్ మరియు అధికారుల నిర్లక్ష్య వైఖరి.గత ఆరు నెలలుగా గట్టుప్పల తాసిల్దార్ గారి ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న న్యాయం జరుగుతలేదు.గట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామంలో 1999 సంవత్సరంలో సర్వే నంబర్లు రికార్డు ప్రకారం 56,57 కేటాయించిన ఇళ్ల స్థలాలు 55 సర్వే నెంబర్లో పొజిషన్ ఇవ్వడం జరిగినది. ఆనాటి టీడీపీ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించగా అప్పటి పరిస్థితుల దృష్ట్యా వారు ఇల్లు కట్టుకోలేక పోయారు . తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గ్రామ సభ ద్వారా ఏర్పాటు చేసి ప్రతిపాదన చేసి మండల అధికారులకు గ్రామాభివృద్ధికి ఉపయోగపడాలని తీర్మానం చేసి పంపడం జరిగింది.ఆనాటి నుండి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోకపోవడం వలన పక్క ఉన్నపట్టదారు ఆక్రమించుకున్నారని గత నెల 21/04/25 రోజున మండల సర్వేయర్ గారితో కలసి నిర్వహించిన సర్వే చేసి 55 సర్వే నెంబర్లో 2ఎకరాల 37 గుంటలు పట్టా ఉంది అది పట్టాదారుకు కొలిచి ఇచ్చారు. ఆరోజు పక్క పట్టాదారుకు నోటీస్ పంపినా రాలేదు .ఆ 55 సర్వే నెంబర్ భూమిలో మిగతా భూమి ఇళ్ల స్థలాలు కోసం కేటాయించిన భూమి 6 ఎకరాలు ఉన్నది ఆ 6 ఎకరాల్లో ఒక ఎకరం ఆక్రమించుకున్నాడు అని పంచనామా నిర్వహించినారు .ఆ పంచనామా పత్రం ఇవ్వమంటే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని అంటున్నారు. తహసిల్దార్ గారికి గ్రామస్థుల తరపున ఐదు సార్లు పిర్యాదు చేయగా, మండల రెవిన్యూ అధికారి మండల రెవెన్యూ అధికారి పట్టించుకోవడం లేదు. ఆర్డిఓ గారికి,మరియు ప్రజావాణిలో కలెక్టర్ గారికి 5/5/2025 పిర్యాదు చేయడం జరిగినది. ఈ విషయమై 7/5/2025 రోజున ఎమ్మార్వో గారిని పత్రికా విలేకరులు వివరణ అడగగా ఆక్రమణ నిజమే సర్వే చేసి హద్దులు నిర్మిస్తామని చెప్పారు. కానీఈ రోజు 14/05/2025 ఎమ్మార్వో గారు చండూర్ డి ఐ గారిని తీసుకువచ్చి పక్క పట్టదారులకు నోటీసులు పంపి సర్వే చేయడానికి వచ్చి సర్వే చేయకుండా సంబంధం లేని ,పొంతన లేని సమాధానం చెప్పి సర్వే చేసి హద్దులు నిర్ణయించ కుండా సమస్యను జటిలం చేయడం వలన రిలే నిరాహార దీక్షలు ఎల్మకన్నెగ్రామ ప్రజలు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో గట్టుపల్ మండల బిజెపి అధ్యక్షులు రావుల ఎల్లప్ప ,గంగన గోని మహేష్ ,వనం సాయి ,రమేష్ ,శ్రీశైలం ,శివ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల

కుల్కచర్ల,ప్రజ గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని పెద్ద గేట్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో వికారాబాద్ నియోజకవర్గం పూడూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో ఈ నెల 16న భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి, భారతరత్న,బోధితత్వ యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ భీంరావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికను కుల్కచర్ల మండల,గ్రామ దళిత సంఘాల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత జాతి కోవిదుడు,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక మండల సంఘం నుండి అధిక సంఖ్యలో కేరెల్లి గ్రామానికి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘం సలహాదారులు సొసైటీ చైర్మన్ మొగులయ్య,మండల దళిత సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ద నర్సిములు,జోగు వెంకటయ్య గౌడ్,జానకి రామ్,తుప్పలి వెంకటేశం,తుప్పలి ఆనంద్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు,దళిత సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగల్ల వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ మండల అధిక ప్రతినిధి మొగులయ్య,ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు పిరంపల్లి బక్కని రాములు,పుర్ర బాబు,పోతగల బాలకృష్ణ,కొడుదుటి భాను,కేరెల్లి అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ యస్.సి.యస్.టి. ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండావిష్కరణ,

భువనగిరి మే 14 ప్రజా గొంతుక ప్రతినిధి.



మహనీయుల జయంతి రామన్నపేట సబ్ డివిజన్ మహా బైక్ ర్యాలి నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక జేపీ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.భారత దేశ కార్మిక ఉద్యమానికి, ప్రత్యేకించి నిమ్నజాతి ఉద్యోగుల సముచిత జ్ఞాన ప్రభావితానికి డా? బి. ఆర్. అంబేద్కర్ ఇలా అన్నారు. ప్రతి మానవుడు ఒక మహెూత్తరమైన ఆశయం కోసం జీవిస్తూ తన మేధాశక్తి అంతా అందరికి వినియోగించాలి తన ఆశయం సిద్ధించేంత వరకు శ్రద్ధాశక్తులతో, పట్టుదలతో పనిచేయాలి. అలాంటి కార్యదీక్ష పట్టుదలతోనే ఈనాడు మానవుడు ఎన్నో విజయాలను సాదించగలుగుతున్నాడు. మానవునికి సత్ప్రవర్తన చాలా ముఖ్యం గుణవంతుడు కానివాడెంతటి విద్యావంతుడైనా నిష్ప్రయోజనమే సౌశీల్యతలేని విద్య నిరుపయోగమే. కార్మిక రంగంలో నిమ్న జాతీయులకు ప్రత్యేక సమస్యలున్నవి. అందుచేత వారు ప్రత్యేక సంఘంగా ఏర్పడి తీరాలి. తమ ప్రత్యేక సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించుకుంటూ సాధారణ సమస్యలను సహచర సంఘంతో కలిసి పని పరిష్కరించుకోవచ్చు సాంఘీక పరిణామం జరగందే రాజకీయ పరిణామం జరగదు. నిమ్న జాతీయులు నేదు ఎదుర్కొంటున్న సాంఘిక, రాజకీయ, కార్మిక సమస్యల దృష్ట్యా వారు బహుముఖ పోరాటం సాధించాల్సి వుంది మన విజయం మన సంఘటిత శక్తి పైనే ఆధారపడి వున్నది, సి.హెచ్ సూర్యనారాయణ డివిజన్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, దాసరి శ్యామ్ మనోహర్ రాష్ట్ర అధ్యక్షులు, రమేష్ మేడి రాష్ట్ర సెక్రెటరీ జనరల్, కే. చంద్రయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కే రవీందర్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్,పి. ఆనంద్ బాబు కంపెనీ అధ్యక్షులు, జి.బీచుపల్లి కంపెనీ ప్రధాన కార్యదర్శి, నరసింహ వర్కింగ్ ప్రెసిడెంట్, సోమ్లా నాయక్ అడిషనల్ సెక్రెటరీ, యాదాద్రి భువనగిరి జిల్లా సూపరెంటెంట్ ఇంజనీర్ఆర్. సుధీర్ కుమార్, కే హరీష్ కుమార్ ఎస్ఏఓ, డి ఎస్ .మల్లికార్జున్ గౌడ్ డిఈ చౌటుప్పల్ , ఎస్. వెంకటేశ్వర్లు డిఈ భువనగిరి, ఎమ్.ఆర్.రవిందర్ రీజినల్ ప్రెసిడెంట్,బొట్ల రాజేశ్వర్ రీజినల్ సెక్రెటరి, ముత్యాల బిక్షపతి డివిజన్ సెక్రెటరీ, బి జంగయ్య డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, వంగాల మల్లేశం భువనగిరి జిల్లా ఉపాఅధ్యక్షులు భువనగిరి డివిజన్ సెక్రెటరీ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య, చౌటుప్పల్ డివిజన్ కే నరసింహ అదనపు కార్యదర్శి యం.లింగం కోశాధికారి మహిళా ప్రతినిధి కే కృష్ణవేణి, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ డి అశోక్ , చౌటుప్పల్ సబ్ డివిజన్ లీడర్ చుక్క భాస్కర్, రామన్నపేట సెక్షన్ లీడర్ కే. సైదులు, వలిగొండ సెక్షన్ లీడర్ డి అశోక్ కుమార్, బి కిరణ్ చౌటుప్పల సెక్షన్ లీడర్ , ఈ శ్రీనివాస్ నారాయణపురం సెక్షన్ లీడర్, డి బాబు పోచంపల్లి సెక్షన్ లీడర్, ఎం శిరీష చౌటుప్పల్ ఈ ఆర్వో సెక్షన్ లీడర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్, రామన్నపేట సబ్ డివిజనల్ నుండి,భువనగిరి డివిజన్ నుండి సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు పాల్గొనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉచిత నైపుణ్య శిక్షణ శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతకు ఖమ్మం ఆర్ సెటి ఐ.టీ.సీ ప్రథమ్, భద్రాచలం ద్వారా ఒక్కొక్క కోర్స్ కు పది రోజుల నుండి 45 రోజులపాటు ఉచిత నైపుణ్య శిక్షణలు కల్పించుటకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.బ్యూటీషియన్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి నుండి ఆ పైన కోర్సులు చదివి ఉండాలని,30 రోజుల శిక్షణ ఉంటుందని, ఐటిసి ప్రథమ్ భద్రాచలం నందు శిక్షణ ఉంటుందని, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణకు 10వ తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని, 45 రోజులపాటు శిక్షణ ఉంటుందని, ఐటిసి ప్రథమ్ బూర్గంపాడు నందు శిక్షణ ఉంటుందని, టైలరింగ్ శిక్షణకు పదో తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని, 31 రోజులు శిక్షణ ఉంటుందని, పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కొరకు ఏడవ తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని,పది రోజులపాటు శిక్షణ ఉంటుందని, జ్యూట్ బ్యాగ్స్ మేకింగ్ శిక్షణకు పదో తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని, 13 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, వై టి సి భద్రాచలం వైటీసీ ఖమ్మంలో శిక్షణ ఉంటుందని ఆయన అన్నారు.శిక్షణ కాలంలో ఉచిత భోజనవసతి సౌకర్యం కల్పించబడునని, ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్, రేషన్ కార్డు/ఉపాధి హామీ బుక్కు, బ్యాంకు పాస్ బుక్ మరియు రెండు ఫోటోలతో ఈ నెల 21వ తేదీ నాడు ఉదయం 9 గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన తెలుపుతూ, పూర్తి సమాచారం కొరకు 630 2608905, 81438 40 906 ఫోన్ నెంబర్లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# రిలే నిరాహార దీక్షలు

ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ : ఉప్పర గోని లింగస్వామి : మునుగోడు ) మునుగోడు నియోజకవర్గం లోని గట్టుప్పల మండలం వెల్మ కన్నె గ్రామంలో గత ఆరు నెలలుగా గట్టుపల %వీ=ా% గారి ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న న్యాయం జరుగుతలేదు.. గట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామంలో 1999 సంవత్సరంలో సర్వే నెంబర్లు రికార్డు ప్రకారం 56,57 కేటాయించిన అట్టి ఇళ్ల స్థలాలు 55 సర్వే నెంబర్లో పొజిషన్ ఇవ్వడం జరిగింది. ఆనాటి టిడిపి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించగా అప్పటి పరిస్థితుల దృశ్య వారు ఇల్లు కట్టుకోలేక పోయారు. తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గ్రామ సభ ద్వారా ఏర్పాటు చేసి ప్రతిపాదన చేసి మండల అధికారులకు గ్రామాభివృద్ధికి ఉపయోగపడాలని తీర్మానం చేసి పంపడం జరిగింది. ఆనాటి నుండి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోకపోవడం వలన పక్క పట్టాదారు ఆక్రమించుకున్నారని గత నెల 21 /4 /2025 రోజున మండల సర్వేయర్ గారితో కలిసి నిర్వహించిన సర్వే చేసి55 సర్వే నెంబర్ లో2 ఎకరాల 37 గుంటలు పట్టా ఉంది అది పట్టాదారుకు కొలిచి ఇచ్చారు. ఆరోజు పక్క పట్టాదారుకు నోటీస్ పంపిన రాలేదు. ఆ 55 సర్వే నెంబరు భూమిలో మిగతా భూమి ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమి ఆరు ఎకరాలు ఉన్నది. ఆ 6 ఎకరాల్లో ఒక ఎకరం ఆక్రమించుకున్నారు. అని పంచనామ నిర్వహించారు. ఆ పంచనామా పత్రం ఇవ్వమంటే మీకు దిక్కున చోట చెప్పుకోండి అని అంటున్నారు. గారికి గ్రామస్తుల తరపున ఐదుసార్లు ఫిర్యాదు చేయగా, మండల రెవెన్యూ అధికారి పట్టించుకోవడం లేదు. గారికి, మరియు ప్రజావాణిలో కలెక్టర్ గారికి 5/5/2025 ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ విషయమై 7/5/2025 రోజున %వీ=ా% గారిని పత్రికా విలేకరులు వివరణ అడగగా ఆక్రమణ నిజమే సర్వే చేసి హద్దులు నిర్మిస్తామని చెప్పారు. కానీ ఈరోజు 14/05/2025 %వీ=ా% గారు చందూరు %ణ×% గారిని తీసుకువచ్చి పక్కపటదారులకు నోటీసులు పంపి సర్వే చేయడానికి వచ్చి సర్వే చేయకుండా సంబంధం లేని, పొంతనలేని సమాధానం చెప్పి సర్వే చేసి హద్దులు నిర్ణయించకుండా సమస్యను చేయడం వలన రిలే నిరాహార దీక్షలు గ్రామ ప్రజలు చేపట్టడం జరిగినది.




# పోగొట్టుకున్న బ్యాగును కొద్ది వ్యవధిలోనే బ్యాగు బంగారాన్ని రికవరీ చేసిన మేడిపల్లి పోలీసులు..

అభినందనలు తెలియజేస్తున్న ప్రజలు మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



ఈరోజు ఉదయం 10గం. లకు షమ అనే మహిళ మేడిపల్లి నుండి తన భర్త తో తన స్కూటీ పైన వెళ్తున్న సమయం లో సుమారు పంచవటి కాలనీ దగ్గరికి రాగానే తన బైక్ పై నుండి వారి యొక్క బాగ్ క్రింద పడిపోయినది .కొద్దీ దూరం అలాగే బైక్ పై వెళ్లిన తర్వాత వెళ్ళాక బ్యాగ్ చూసుకునే సరికి బ్యాగ్ కనిపించలేదు. అట్టి బ్యాగ్ లో బట్టలతో పాటు గా 10 పది తులాల బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వెంటనే మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది చాకచక్యంగా సీసీటీవీ కెమెరాల ద్వారా చూడగా ఒక ప్యాసెంజర్ ఆటో అతను అట్టి బ్యాగ్ ను తీసుకెళ్తున్నట్లు కన్పించింది. వెంటనే అట్టి ఆటో ను వెతికి పట్టుకోగా, వెంటనే పిర్యాదు యొక్క బ్యాగు చూడగా అందులో బట్టలు మరియు 10 తులాస్ గోల్డ్ ఆభరణాలు కన్పించాయి. తరువాత వాటిని పిర్యాదురాలు అయినా షమ కు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా షమమాట్లాడుతూ తన బ్యాగు 10 తులాల బంగారం ఇంత తొందరగా రికవరీ చేసి అప్పజెప్పినందుకు పోలీస్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంత తొందరగా రికవరీ చేయడం పట్ల మేడిపల్లి మండల ప్రజలు ప్రత్యేకించి మేడిపల్లి పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.





# అమెరికాలో నల్గొండ విద్యార్థిని మృతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: మే:14

నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పందెనపల్లికి చెందిన కొండి వెంకట్ రెడ్డి, శోభారాణి దంపతులకు కుమార్తె ప్రియాంక(26) అమెరికాలో అనారోగ్యంతో మృతి అమెరికాలోని అలబామా యూనివర్సిటీలో ఎమ్మెస్సీలో చేరి.. పీజీ పూర్తి చేసి, పార్ట్ టైం వర్క్ చేస్తున్న ప్రియాంక దంత సంబంధిత అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లగా.. పరీక్షించి ఆమెకు బ్లడ్ ఇన్ఫెక్షన్ ఉందని తెలిపిన వైద్యులు అయితే స్నానం చేసేందుకు వెళ్లిన ప్రియాంక బాత్రూంలో పడిపోయి ఉండటాన్ని గమనించి స్నేహితులు ఆసుపత్రికి తీసుకువెళ్లగా.. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న ప్రియాంకను పరిశీలించి ఆమె బ్రెయిన్ డెడ్ అయిందని నిర్ధారించిన వైద్యులు

# వ్యక్తి మృతి కేసునమోదు

వలిగొండ మే 14 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెము.గ్రామం భీమలింగం కత్వ వద్ద బుధవారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం లభ్యమయింది. అని స్థానిక ఎస్సై వి యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బీర సురేష్ తండ్రి మల్లయ్య వయసు 40 సంవత్సరాలు, భువనగిరి పట్టణం సింగన్నగూడెం కు చెందిన వ్యక్తిగా గుర్తించామని అన్నారుమెడ శరీర భాగాలపై గాయాలు ఉన్నట్లు తెలిపారు. సంగెం గ్రామ పంచాయతీ సెక్రెటరీ కుకుంట్ల జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై యుగేందర్ తెలిపారు.

# మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





చౌటుప్పల్ పట్టణంలో చిన్న కొండూరు మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య ను పరామర్శించిన మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి.అదేవిదంగా వలిగొండ రోడ్డులో ని శు భం గార్డెన్లో లింగోజిగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మయ్య కూతురు వివాహ మహోత్సవములో మరియు చౌటుప్పల్ పట్టణంలోని జయశ్రీ గార్డెన్ లో చౌటుప్పల్ పట్టణ ఎనిమిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ కూతురు వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మెన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భోయ దేవేందర్,మున్సిపల్ అద్యక్సులు సుర్వి నరసింహా గౌడ్, మత్య పారిశ్రామిక సహకారం సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు,అర్ద వెంకట్ రెడ్డిమాజీ కౌన్సలర్లు కొయ్యాడ సైదులు,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మానవీయ స్పర్శ - గైర్హాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్

ప్రజా గొంతుక న్యూస్ మే 14 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా సింగరేణి కాలరీస్ యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుంది. ఇందులో భాగంగానే, విధులకు క్రమం తప్పకుండా గైర్హాజరవుతున్న కార్మికుల్లో మార్పు తీసుకురావడానికి, వారి సమస్యలను తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. 2025 మే 14న రుద్రంపూర్‌లోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్‌లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షా లెం రాజు ఆదేశానుసారం ఈ కౌన్సిలింగ్ జరిగింది.ఈ ఏడాది జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు లేదా అంతకంటే తక్కువ మాస్టర్లు చేసిన 295 మంది ఉద్యోగులను ఈ కౌన్సిలింగ్‌కు ఆహ్వానించారు. వారి కుటుంబ సభ్యులను కూడా పిలిచి, ఒక ఆత్మీయమైన వాతావరణంలో వారి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ ఎం. షా లెం రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, "విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పిలిచి మాట్లాడటం వల్ల వారిలో బాధ్యత పెరుగుతుంది. క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించడమే ఈ కౌన్సిలింగ్ ముఖ్య ఉద్దేశం" అని అన్నారు.మొత్తం 295 మంది ఉద్యోగులకు ఆహ్వానం పంపగా, 140 మంది ఉద్యోగులు ఈ కౌన్సిలింగ్‌కు హాజరయ్యారు. జిఎం గారు స్వయంగా ప్రతి ఉద్యోగితో మాట్లాడి వారి గైర్హాజరుకు గల వ్యక్తిగత మరియు ఆరోగ్యపరమైన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యల కారణంగా విధులకు హాజరుకాని ఉద్యోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని మెడికల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్షించాలని సూచించారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు సమన్వయంతో నిర్వహించారు. గైర్హాజరు వలన ఉద్యోగులకు, వారి కుటుంబాలకు మరియు సంస్థకు కలిగే నష్టాలను అధికారులు వారికి వివరంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా విధులకు హాజరవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, కే.దేవదాస్, డి. విజయ సందీప్, జి.సంఘమిత్ర, షకీల్, కావ్య మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను మానవీయ కోణంలో అర్థం చేసుకుని వారికి అండగా నిలవడానికి చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు కార్మికుల్లో ఒక నమ్మకాన్ని, భరోసాని నింపుతాయి అనడంలో సందేహం లేదు. క్రమం తప్పకుండా విధులకు హాజరై సంస్థ అభివృద్ధికి సహకరించాలని యాజమాన్యం ఆశిస్తోంది.

# తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : బర్కం మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్



జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలో మంగళవారం రాత్రి కురిసిన ఆకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం రైతన్నకు భారీ నష్టం కలిగించింది అల్లీపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక బి.ఆర్.యస్ నాయకులతో కలిసి సందర్శించిన రాయికల్ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రాత్రి కురిసిన ఆకాల వర్షంతో చాలా వరకు వరిధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం జరిగింది కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి 40 రోజులు కావస్తున్న కొనుగోలు ఆలస్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే కోనుగోలు చేయాలి మరియు వివిధ కొనుగోలు సెంటర్ లలో మిగిలి వున్న ధాన్యాన్ని వెంటనే లారీలలో తరలించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని రైతుల పక్షన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా,సీనియర్ నాయకులు అనుమల్ల మహేష్ , మాజీ సర్పంచ్ కొంపెల్లి రాజమౌళి, మాజీ ఉపసర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, నాయకులు జానా గంగాధర్, సింగిరెడ్డి రాంరెడ్డి, ఆకుల నరేష్, జలపతిరెడ్డి, మోహిద్, రెండ్ల రాజం, రాజిరెడ్డి, ఆశాలు, రాజేష్ , రాజు, అంజి, గంగారెడ్డి ,ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు



# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం అందించిన పద్మశాలి యువజన సంఘం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన పద్మశాలి నిరుపేద యువతి సామల భులక్ష్మి కీ శే, భూ లక్ష్మణ్ కూతురి వివాహానికి పద్మశాలి యువజన సంఘం సభ్యులు 5116/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్ నేత, కోశాధికారి బొమ్మకంటి నవీన్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సతీష్, సింగని సతీష్, సహాయ కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్ మరియు హనుమాన్ వాడ పెద్దలు సిరిపురం రఘు,సామల్ల సత్యనారాయణ మరియు సామల్ల రాజేశం గారు పాల్గొన్నారు.



# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ మరియు అయోధ్య గ్రామలలో ప్రారంభోత్సవం అయిన పల్లె దవాఖానాలు గత బి.ఆర్.యస్ ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి గౌరవ కె.సి.ఆర్ ఆయంలోనే అనుమతులు ఇచ్చి నిధులు విడుదల చేయడం జరిగింది కావున కే.సీ.ఆర్ ఆలోచనకు అనుగుణంగా ఏర్పాటై ఈ రోజు ప్రజా అవసరాలకు, గ్రామ ప్రజలకు అందుబాటులో వైద్యం అందాలని ఆలోచనలతో ఏర్పాటై వినియోగంలోకి రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ రాయికల్ మండల బి.ఆర్. యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ ఆధ్వర్యంలో కె.సి.ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా,సీనియర్ నాయకులు అనుమల్ల మహేష్ , మాజీ సర్పంచ్ కొంపెల్లి రాజమౌళి, మాజీ ఉపసర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, నాయకులు జానా గంగాధర్, సిరిపురం శ్రీను,సింగిరెడ్డి రాంరెడ్డి, ఆకుల నరేష్, జలపతిరెడ్డి, మోహిద్, రెండ్ల రాజం, రాజిరెడ్డి, ఆశాలు, రాజేష్, గంగారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనమట !



ప్రజా గొంతుక డెస్క్ జకీయాల్లో నేతల మాటలకు అర్థాలు వేరుగా ఉంటాయో.. లేదో కానీ నేరుగా మాట్లాడిన మాటలకు రాజకీయ నేతలు ఎవరి అర్థాలు వారు తీసుకుంటారు. ఈ విషయాన్ని బీజేపీ నేతలు మరోసారి నిరూపించారు.కేసీఆర్ మాటే తన బాట అని హరీష్ రావు మంగళవారం ప్రకటించారు. పార్టీ మారడమో.. కొత్త పార్టీ పెడతారనో ప్రచారం జరుగుతున్న సమయంలో హరీష్ రావు ఈ వివరణ ఇచ్చారు. ఇలాంటి ప్రచారాలు ఇప్పుడు కాదు.. ఎప్పట్నుంచో జరుగుతున్నాయి. హరీష్ రావు కూడా అదే చెబుతున్నారు ఇందులో కొత్తేం లేదు కానీ.. కొత్తగా బీజేపీ నేతలకు హరీష్ రావు మాటల్లో విలీనం అనే అర్థం వినిపించింది.బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం ముహుర్తం ఖరారు అయిందని స్టేట్ మెంట్ ఇచ్చారు. దానికి ఆధారం ఏమిటంటే హరీష్ రావు మాట్లాడిన మాటలట. కేసీఆర్ బాటలోనే నడుస్తానని హరీష్ రావు చెప్పడమే దానికి నిదర్శనమన్నారు జూన్ రెండో తేదీన లేదా డిసెంబర్ లో విలీనం ఉంటుందని తర్వాత కేసీఆర్ సీఎంగా ప్రమాణం చేస్తారన్నారు. రేవంత్ రెడ్డి మార్పు ఖాయమని చెప్పుకొచ్చారు. అందుకే హరీష్ రావు కేసీఆర్ వెంటనే నడుస్తానని చెబుతున్నాని చెప్పుకొచ్చారు





# పెద్దహనుమాన్‌జయంతిఉత్సవాల పై సమీక్షా సమావేశం

ప్రజా గొంతుక /మల్యాల మల్యాల మండలం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి కార్యాలయంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా క్యూ లైన్లు,ప్రత్యేక దర్శనం క్యూ లైన్లు, స్నానపు గదులు, సులభ్ కాంప్లెక్స్ ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. జయంతి జరిగే రోజులలో మండల అదికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అంజన్న సన్నిధికి వచ్చే భక్తులు ఆధ్యాత్మిక అనుభూతికి లోనయ్యేలా ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. భక్తులకు ఎటాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిఏర్పాట్లు చేయాలని ఇందుకు ఆయా శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.జయంతి ఉత్సవాల సందర్భంగా 1000మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీకాంత రావు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఎస్పీ రఘుచందర్, ఆర్డివో, డి పీవో,మల్యాల ఎమ్మార్వో మునిందర,ఎంపిడివో స్వాతి,సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, ఎస్సై నరేష్ కుమార్,సందీప్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి యే...

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే మండల అభివృద్ధి సాధ్యం అని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్





అన్నారు.బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ఆధ్వర్యంలో శ్రీనివాస గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలోనే మండల అభివృద్ధి జరుగుతుందని మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అయిన తర్వాత సిసి రోడ్లు బిటి రోడ్లు తెచ్చారని అలాగే 10 సంవత్సరాలుగా రాని రేషన్ కార్డులు ప్రభుత్వ ఏర్పాటు తర్వాత వచ్చాయని ఇదంతా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులలో పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు కచ్చితంగా ఈ పథకం వర్తించేలా చూడాలని మండల సీనియర్ నాయకులు నాయకులు సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అలసత్వానికి చోటు లేదని బంధుప్రీతికి తావివ్వరాదని అర్హులైన వారికి కచ్చితంగా ఈ పథకం అందేలా చూడాలని సీనియర్ నాయకులు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి చేయవలసిన పనులు అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా తీసుకోవాల్సిన చర్యల గురించి ముఖ్య నాయకులు, మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని చర్చించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని ఈ విషయంలో ఎవరి మాటను వినాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ కమిటీలకు సూచించారు. కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషితో రాబోయే పంచాయతీ ఎన్నికలలో విజయదుందుభి మోగించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో జంగిటి విద్యనాథ్ ,నల్లగొని బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య, కొడవటూరు దేవస్థాన కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కోడూరి మహాత్మ చారి, మాజీ సర్పంచులు గిద్దెల రమేష్, మాసపేట రవీందర్ రెడ్డి, మేకల కవిత రాజు, వెంకట్ గౌడ్ ,దేవస్థానం డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, భాస్కర్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి, గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, పస్తం పోచయ్య, భాస్కర్ రెడ్డి, కుందనం మల్లేశం, బడుకోలు శ్రీనివాస్ రెడ్డి,పిన్నింటిబాపురెడ్డి,నారాయణరెడ్డి,భూపాల్, ఆనందం, రమేష్, కరుణాకర్ మండల మహిళా నాయకులు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.